పద్మశాలీల అభివృద్ధికి కృషి



పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

● ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ, జనవరి 28: పద్మశాలిలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన పట్టణ పద్మశాలి సంఘం కొత్త కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో పద్మశాలీలకు అవకాశం కల్పిస్తానని, పట్టణంలో మార్కండేయ స్వామి ఆలయానికి త్వరలో స్థలం కేటాయించడంతో పాటు నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం పట్టణ కమిటీ కొత్త అధ్యక్షుడిగా జెల్లా రాంబాబు, కార్యదర్శిగా రామప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, ఎర్రమాద రాములు, చిలుకూరి సక్కుబాయి, అమృతం సత్యం, చిలుకూరి రమాదేవి, నవాబ్, కృష్ణయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి రమేశ్, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభాకర్, మసురం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చిన్యానాయక్ సేవలు మరువలేనివి

కొత్తపేటలో చిన్యానాయక్ విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

● మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దామరచర్ల, జనవరి 28 : మండలంలోని కొత్తపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిన్యానాయక్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన చిన్యానాయక్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి చిన్యానాయక్ పాటుపడ్డాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు ఆంగోతు హతీరాంనాయక్, శంకర్‌నాయక్, స్కైలాబ్ నాయక్, ధీరావత్ రవితేజ, గ్రామ సర్పంచ్ ధనావత్ శాంతి ప్రకాశ్, ఎంపీటీసీ వీరానాయక్, ఉపసర్పంచ్ జ్యోతీనాగు నాయక్, నాయకులు సచిన్, రాంసింగ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడిగపాటి మట్టారెడ్డి శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టారెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పిర్కె ప్రసాద్, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు ఉన్నారు.

PUBLIC NOTICE

All general public is hereby informed that my clients viz , Sri Pabba Balaiah & his family members are the owners and possessors of the land admeasuring an extent of Ac. 32.0575Gts., in Sy.Nos.477, 478, 479, 476 (part), 481, 482, 483 (part), 474 (Part), 488 (part), 494 (part), 495 (part), 495 (part), 532 (part) situated at Gudur Village, Bibinagar Mandal, Yadadri Bhuvanagiri District. Recently my clients came to know that some unknown anti-social elements have been desperately trying to claim and trespass into the above said property even though they have no right at all over and as such you are hereby cautioned not to enter into any sort of Agreements or Sale deeds in either manner with anybody else and if so nobody would get any sort of right, interest or title in any manner, as my clients are the sole title holders pertaining to the above said property and if anybody contravenes to the right, interest or title of my clients pertaining to the above said property, they will be prosecuted under both civil and criminal courts of law and also liable for cost and consequences thereof.

Sd/- **GAJJALA VENKATA REDDY**
BILLAKANTI VENU KUMAR
Advocates
Plot No.80/B, H.No. 11-13-177/1, Road No.3, GREEN HILLS Colony, Kothapet, Hyd.-500102. Mobile:7569994888, 9849003457, 9849246664

బంజారా ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కణ

మిర్యాలగూడ, జనవరి 28 : బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, గోపీనాయక్, శ్రీనునాయక్, శ్రీనివాస్‌నాయక్, సైదానాయక్, విజయ్‌నాయక్, తిరుపతినాయక్, రవినాయక్, పార్వతీ చౌహాన్, ధర్మానాయక్, నానిక్యనాయక్, సిద్ధునాయక్, సంఘం సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తొలుపునూరి: 9182777638

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్



డిండి : గదరాలతండాలో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ, జనవరి 28 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. తెలంగాణ గజిటెడ్ అధ్యాపకుల సంఘం (475) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున.. విద్యార్థులు ధైర్యంగా పరీక్షలకు వెళ్లేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈటూరి రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయిలు, సహాయ కార్యదర్శి రవిగౌడ్, సంయుక్త కార్యదర్శులు శవ్వ శ్రీనివాస్, ఆధ్యాపకులు నర్సింహా, వసురాం, జయప్రకాశ్ నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

డిండి : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని శాంతిగూడెం, గదరాల తండాలో రూ.7 కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వావిల్‌కోల్, టి.గౌరారం, ఖానాపూర్, ప్రతాప్‌నగర్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. చెర్కుపల్లి గ్రామ పంచాయతీ భవనంలో ఏమిరెడ్డి రాజిరెడ్డి, నర్సమ్మ జ్ఞాపకార్థం రూ.30 లక్షలతో నిర్మించిన రెండవ అంతస్తును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతాజనార్ధన్‌రావు, సర్పంచులు ఇందిరాభాస్కర్‌రెడ్డి, దామోదర్‌రావు, సరోజ, సునందావెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, లక్ష్మి, నాయకులు కుర్మారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, బుచ్చిరెడ్డి, యాదగిరిరావు, రాజేశ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

'డిండి' నుంచి మునుగోడుకు సాగునీరందించాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మునుగోడు, జనవరి 28 : డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మునుగోడు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకుల ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి రంగాలను బలోపేతం చేయకుండా కేవలం ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురిచేస్తూ మోసగిస్తున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిని రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మునుగోడు పట్టణంలో పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందించాలని కోరారు.

అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, నాయకులు దుబ్బువెంకన్న, రేవల్లి, ఎండీ జానీ, ముత్తయ్య, చాపల విప్లవ్, ఎల్లస్వామి, సైదులు, లక్ష్మయ్య, అండాలు, ప్రేమలత, రేణుక, దీప్తి, కలమ్మ, సరిత పాల్గొన్నారు.

అనాథలకు ఆర్థిక సాయం

శాలిగౌరారం, జనవరి 28 : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన శెట్టిపెల్లి రాంరెడ్డి ఇటీవల మృతి చెందాడు. రాంరెడ్డి భార్య కూడా కొన్నేండ్ల క్రితం చనిపోగా వారి ఇద్దరు కూతుళ్లు అనాథలుగా మారారు. అదే గ్రామానికి చెందిన జోలం మహేశ్‌యాదవ్ ఈ విషయాన్ని వాట్సాప్‌లో పోస్ట్ చేశాడు. స్పందించిన పలువురు దాతలు ఆర్థిక సాయం అందించారు. దాతలు అందించిన రూ.1,37,044 నగదును గ్రామస్తులు ఆదివారం పిల్లలకు అందించారు. కార్యక్రమంలో గ్రామ పురోహితుడు వావిలాల రామలింగయ్యశర్మ, భూపతి రఘుపతి, గుండ్లపెల్లి యాదగిరి, కట్టంగూరి శ్రీనుగౌడ్, పెరుమాండ్ల నరేశ్, శ్రీను, బొడ్డు రమేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

వల్లాలలో బాధిత కుటుంబానికి నగదును అందిస్తున్న గ్రామస్తులు

ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలి

● సినీ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్

జనయేత్రి ఫౌండేషన్ సమ్మేళనంలో మాట్లాడుతున్న సినీ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్

మిర్యాలగూడటౌన్, జనవరి 28: ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలని సినీ సంగీత దర్శకుడు, నటుడు ఆర్‌పీ పట్నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్‌లో మునీర్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జనయేత్రీ ఫౌండేషన్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అభాగ్యులకు, అనాథలకు సేవ చేస్తున్న ఫౌండేషన్ వారిని అభినందించారు. ప్రఖ్యాత బ్లడ్ డోనర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలకు గురై సరైన సమయంలో రక్తం లభించక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో విద్యావేత్త మధుసూదనాచారి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత సాజిదాఖాన్, పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, ప్రముఖ ప్యారాచూట్ అంబాసిడర్ దుర్గా లావణ్య, సమాజిక సేవకురాలు కర్నె శిరీష(బర్రెలక్క), రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రామ్‌నాయక్, ఫౌండేషన్ సలహాదారుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, కైరలీస్కూల్ ప్రిన్సిపాల్ అహ్మద్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంబాల శిపలీల, తాజ్‌బాబా, పల్లె కిశోర్, అజ్మత్‌ఖాన్, పోగుల సందీప్, మదీహ, నర్సింహ, కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, జేవీవీ నాయకులు కందుకూరి సుదర్శన్, షేక్‌బాబా, ప్రవీణ్, ఫహీం, సంజీవరెడ్డి, రషీద్, జరీనా, జానిబాబా, నర్సింహ, మునీబ్, అమీర్‌అలీ, శాంతాబాయ్, రహీమ్‌ఖాన్, మారం శ్రీనివాస్, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, లింగారెడ్డి, భువన్‌రెడ్డి పాల్గొన్నారు.

పలువురు సీఐల బదిలీ

దేవరకొండ, జనవరి 28 : దేవరకొండ సీఐ నాగభూషణాన్ని వనపర్తి జిల్లాకు బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా క్రైం రికార్డ్ బ్యూరో(డీసీఆర్‌బీ) నుంచి ఎం.నర్సింహులును దేవరకొండ సీఐగా బదిలీ చేశారు. త్వరలోనే ఆయన విధుల్లో చేరనున్నారు.

మిర్యాలగూడ రూరల్ సీఐగా వీరబాబు

సీఐ వీరబాబు

మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ రూరల్ సీఐగా సూర్యాపేట ఇంటెలిజన్స్ విభాగంలో పని చేస్తున్న కట్టెకోల వీరబాబు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు రూరల్ సిఐగా పని చేస్తున్న ముత్తినేని సత్యనారాయణను హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ చేస్తూ పోలీసు ఉన్నాతాధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కొండమల్లేపల్లి సీఐగా ధనుంజయ్య

సీఐ ధనుంజయ్య

కొండమల్లేపల్లి సీఐగా కె. ధనుంజయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు స్థానిక సీఐగా పని చేస్తున్న రాఘవేందర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని అదిభట్లకు బదిలీ అయ్యారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న ధనుంజయ్యను కొండమల్లేపల్లి సీఐగా బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



స్నేహితుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి, జనవరి 28 : మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2021 సంవత్సరంలో అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం గ్రామానికి వెళ్లి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ మిత్రుడి కుటుంబానికి రూ.68,611ను అందించారు. వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విద్యాసాగర్, గిరి, నరేశ్, బాబు, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, సైదులు, నర్సింహ, ఆంజనేయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామగిరి, జనవరి 28 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని మమత హైస్కూల్లో 1995-96 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని అమృత గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కలుసుకొని తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ సయ్యద్, కందికపిల్‌ప్రసాద్, రామకృష్ణ, రేణుక, రేష్మ, అన్నపూర్ణ, గోలి సైదులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీసీ కులగణనపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జనవరి 28 : రాష్ట్రంలో త్వరలో బీసీ కులగణన నిర్వహిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయమై వెంటనే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రక్రియను ప్రారంభించాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బిహార్ రాష్ట్రంలో కులగణన పూర్తి చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా కులగణన కొనసాగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో కూడా బీసీ కులగణనను త్వరగా చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, శివ, ఏడుకొండలు, గణేశ్, సాయిరాం, మురళి, వంశీ, మధు, రవితేజ, సందీప్ పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామ సర్పంచ్‌కు ఆత్మీయ సన్మానం



మిర్యాలగూడ రూరల్ : శ్రీనివాస్‌నగర్ సర్పంచ్, పాలక వర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ రూరల్, జనవరి 28 : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ సర్పంచ్ భోగవల్లి వెంకటరమణా చౌదరి, పాలక వర్గాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచడంతో పాటు ఆదర్శ గ్రామంగా గుర్తింపు తెచ్చిన సర్పంచ్, పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండడంతో గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. గ్రామానికి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత, కార్యదర్శి గజ్జల అనిత, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

సొంతూరికి సేవ చేయాలనే వైద్య శిబిరం : డాక్టర్ హరీశ్

రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు కంచర్ల హరీశ్

కట్టంగూర్, జనవరి 28 : తన సొంతూరికి సేవ చేయాలనే లక్ష్యంతో.. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు కట్టంగూర్‌కు చెందిన వైద్యుడు కంచర్ల హరీశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో ఆయన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 350 మందికి కీళ్లు, గుండె, ఇతర జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాధవ చారి, వైద్యురాలు హబిత, పాఠశాల హెచ్ఎం పోగుల రాములు, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మాసాగర్ స్థానికులు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడ సంఘం జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్‌గౌడ్

శ్రీనివాస్‌గౌడ్‌కు నియామకపత్రాన్ని అందిస్తున్న సంఘం జాతీయ అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్

మిర్యాలగూడటౌన్, జనవరి 28: కౌండిన్య గౌడ సంఘం జిల్లా కన్వీనర్‌గా మిర్యాలగూడకు చెందిన ఎడవెల్లి శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు రమేశ్

హాలియా, జనవరి 28 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్ కాలేజీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేశ్ కోరారు. ఆదివారం హాలియాలో జరిగిన సంఘం డివిజన్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పలు కళాశాలల్లో ఫేక్ సర్టిఫికేట్లతో అనేక మంది అక్రమంగా ఉద్యోగం పొందారని ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. డీఐఈఓను తొలగించి, ఈ విషయమై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు దోసపాటి నవీన్, ఆలేటి చందు, వర్షిత్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ



విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న టీం యూత్ సభ్యులు

త్రిపురారం, జనవరి 28: మండలంలోని నీలాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం టీం యూత్ సభ్యులు బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెండె వెంకట్, యూత్ సభ్యులు గుండెబోయిన ప్రవీణ్‌కుమార్, సాయి, చరణ్, తేజ, వంశీ, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, అజ్మత్ ఖాన్, సైదా, కిరణ్‌కుమార్, సైదులు, సోమయ్య, అరుణ పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. మహిళ మృతి

డిండి, జనవరి 28 : ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని టి.గౌరారం స్టేజీ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జాల్‌తండా, కె. గౌరారం గ్రామానికి చెందిన మహిళలు మండలంలోని శాంతిగూడెం గ్రామంలో మిరప కాయలు ఏరేందుకు కూలికి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో టి.గౌరారం సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దాంతో జాల్‌తండాకు చెందిన రాత్లావత్ ముత్యాలి(40) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. మరో 14 మంది మహిళలకు గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల సాయంతో గాయపడ్డ వారిని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.